KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 170 | గురువారం 22 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

## మావోయిస్టులపై విజయం సాధించాం


**: ప్రధాని మోడీ**


2 లో

ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ లో బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మృతుల్లో మావోయిస్ట్ పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గంగన్న ఉన్నట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తూ.. మావోయిస్టులపై ఈ అద్భుత విజయాన్ని సాధించిన భద్రతా బలగాలను అభినందిస్తున్నాను అన్నారు.

## దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు..

**రేవంత్ రెడ్డి ఆలోచనలు..**


2 లో

తెలంగాణ రాష్ట్రం ఆర్థిక రంగంలో అసాధారణ విజయం సాధించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 2015లో తలసరి జీఎస్‌వీఏ (పర్ క్యాపిటా గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్)లో 9వ స్థానంలో ఉన్న తెలంగాణ, 2024 నాటికి దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఐసీఆర్ఏ 'స్టేట్ ఎకనామిక్ ట్రెండ్స్ – మే 2025' నివేదిక వెల్లడించిందని తెలిపారు.

## ప్రపంచానికి భారత్ అందిస్తున్న వరం యోగా

11వ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు.


2 లో

# మాడ్ అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్

**● మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు**

● భద్రత దళాల కాల్పులలో 34 మంది నక్సల్స్ మృతి ● మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ● ధ్రువీకరించిన కేంద్ర హోం శాఖ ● 34 మంది మావోయిస్టులు, ఒక పోలీస్ సహాయకుడు మృతి ● ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ ● 55 గంటల పాటు కొనసాగిన ఎదురుకాల్పులు ● కేశవరావుపై 1.5 కోట్ల రివార్డు


3 లో

మావోయిస్టు పార్టీ సైనిక దళపతి, అగ్రనేత నంబాబ కేశవరావు.. అలియాస్ బసవరాజు ఇకలేరు. చత్తీస్ గడ్ లో మావోయిస్టులు, కేంద్ర భద్రతదళాల మధ్య బుధవారం తెల్లవారుజామున రాజుకున్న భీకర పోరులో 70 ఏళ్ల మావోయిస్టు కురువృద్ధుడు కేశవరావు నేలకూలారు. ఈ సమాచారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది.

మావోయిస్టు కీలక అగ్రనేత పొలిట్ బ్యూరో సభ్యుడు నంబాల కేశవరావు మరణాన్ని అటు భద్రతదళాలు, ఇటు మావోయిస్టులు ధ్రువీకరించలేదు. చత్తీస్ గఢ్ దండకారణ్యంలో బుధవారం భారీ ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది. ఇరువర్గాల మధ్య భీకర యుద్ధంలో 34 మంది మావోయిస్టులు, ఒక పోలీస్ సహాయకుడు మృతి చెందినట్టు తాజా సమాచారం కలకలం రేపింది. చత్తీస్ గడ్ దంతెవాడ, నారాయణపూర్, బీజాపూర్ జిల్లాల సరిహద్దులో ఇంకా ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది.

# పాక్‌కి బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు

**- సీఎం రేవంత్ రెడ్డి**

● రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన సీఎం ● రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం ● రాహుల్ గాంధీపై విమర్శలు చేతగానితనాన్ని కప్పిపుచ్చేందుకు మాత్రమే ● కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతలు మరిచారు

● దేశ భద్రతపై రాజకీయాలు చేయం: కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుంది

● పహల్గామ్ ఘటనపై ప్రధాని మోదీ తడబాటు ● ఇందిరా గాంధీ ధైర్యాన్ని గుర్తు చేసిన సీఎం: దేశ పరిరక్షణలో స్పష్టమైన వైఖరి అవసరం


2 లో

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తాము బయటకు వచ్చి కేంద్రానికి అండగా ఉన్నామని ప్రకటించి.. మద్దతు తెలిపామని ఆయన గుర్తు చేశారు. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి ఇవాళ రాహుల్ గాంధీ గారిని విమర్శిస్తున్నారంటూ కిషన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే రాహుల్ గాంధీపై కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారని గుర్తు చేశారు.

## ప్రాణ త్యాగానికైనా సిద్ధం..

**● విశాఖలో షర్మిల నిరాహార దీక్ష**


2 లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల సీరియస్ కామెంట్స్ చేశారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'విశాఖ స్టీల్ ప్లాంట్ లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. కార్మికుల కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధం' అని షర్మిల సంచలన ప్రకటన చేశారు.

## టీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలికి షోకాజ్ నోటీస్


2 లో

తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు.

## పాలన చేతగాక కమిషన్ల నోటీసుల పేరుతో కుట్రలు..


**● కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ విమర్శ**


2 లో

కాంగ్రెస్ చెప్పుకున్న ప్రజాపాలన కాస్త పర్సంటేజీల పాలనగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తమ అవినీతి కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్ నోటీసుల డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. 17 నెలలుగా పాలన చేతకాక, ఇచ్చిన దొంగ హామీలను ఎలా అమలు చేయాలో తెలియక, తమ కమీషన్ల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాళేశ్వరం కమిషన్‌తో కేసీఆర్‌కు నోటీసులు ఇప్పించారని కేటీఆర్ అన్నారు.

### నేటి మాట

ఆత్మవిశ్వాసం,ఆత్మజ్ఞానం, ఆత్మనిగ్రహం ఈ మూడు లక్షణాలు మనిషి జీవితాన్ని ఎంతో శక్తివంతంగా తయారుచేస్తాయి.



- టెన్నీసన్

## కాళేశ్వరం విచారణకు హాజరవుతా


2 లో

కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు వంద శాతం హాజరవుతానని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అయితే ఇంత వరకు ఎలాంటి నోటీసులు తనకు అందలేదని ఆయన తెలిపారు. అయితే తనకు నోటీసులు పంపిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. తనకు నోటీసులు అందిన అనంతరం ఈ విషయాన్ని పార్టీలో చర్చించి.. అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా తాను ముందుకు వెళ్తానన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నీది.. నువ్వు ఎలాంటి విచారణ అయినా చేయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు.

## అవును.. పాకిస్థాన్ కోసం పని చేశా

**● నేరాన్ని అంగీకరించిన జ్యోతి మల్హోత్రా**

**● విచారణ అధికారులు ఎదుట నేరాన్ని అంగీకరించినట్లు సమాచారం**


2 లో

'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ దేశద్రోహం కేసులో అరెస్ట్ అయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు. ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తరచుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నారన్నారు.

# ప్రాణ త్యాగానికైనా సిద్ధం..

## విశాఖలో షర్మిల నిరాహార దీక్ష

'ఆంధ్రుల హక్కు- విశాఖ ఉక్కు నినాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో స్టీల్ ప్లాంట్ స్థాపించబడింది. కాంగ్రెస్ హయాంలో ప్లాంట్ లాభాల్లో ఉండేది. బీజేపీ ప్రభుత్వం రాగానే నష్టాలు అంటూ అందరినీ మోసం చేస్తున్నారు. ప్లాంట్ అభివృద్ధికి రూ.11వేల కోట్లు ఇచ్చినట్లు కేంద్రం చేసిన ప్రకటనలు అన్నీ పచ్చి అబద్ధం. ఇచ్చినట్లే ఇచ్చి రూ.8వేల కోట్లు బ్యాంక్ రుణాల కింద వెనక్కి తీసుకున్నారు. మరో రూ.3వేల కోట్లు ఇవ్వాలంటే 5వేల మంది ఉద్యోగులను తొలగించాలని కండీషన్ పెట్టారు.

స్టీల్ ప్లాంట్ నిర్వీర్యం చేసి అదానీకి అప్పగించాలని అనుకుంటున్నారు. అయినా కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తుంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఇది న్యాయమా? ప్రధాని మోడీ కి మీరు ఊడిగం చేస్తున్నారా?' అని షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. మోడీతో లాలూచీ పడ్డారా? అని అడిగారు. ఇంత మోసం జరుగుతుంటే మీరు చూస్తూ ఊరుకుంటారేమో.. మేము ఊరుకోం.. కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను షర్మిల హెచ్చరించారు.

## టీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలికి షోకాజ్ నోటీస్

తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది.

కాగా.. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదువులు కట్టబెడుతున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు.

ఈ క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

## వాటి బాధ్యత నాది.. ఆ ఏనుగులను జాగ్రత్తగా చూసుకుంటా

కుంకీ ఏనుగులను జాగ్రత్తగా చూసుకుంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, అటవీ శాఖ మంత్రి ఈశ్వర్‌ఖాండ్రేకి మాట ఇస్తున్నానని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. వాటి సంరక్షణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానన్నారు. కర్ణాటక విధాన సభలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పవన్‌కల్యాణ్ సమక్షంలో కర్ణాటక నుంచి 6 కుంకీ ఏనుగులను రాష్ట్ర అటవీ శాఖ అధికారులకు కర్ణాటక అటవీశాఖ అందించింది. ఈ సందర్భంగా పవన్?కల్యాణ్? మాట్లాడుతూ మానవ జనావాసలలోకి ఏనుగులు రావడం వలన గత రెండు దశాబ్దాలుగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కుంకీ ఏనుగులు రావడం వలన ఎంతోమంది ప్రాణాలను, ఆస్తినష్టాన్ని కాపడనున్నామని తెలిపారు. ఎర్ర చందనం అక్రమ రవాణా అరికట్టేందుకు, అటవీ సంపద పరిరక్షణ, ఇతర పలు అంశాలపై ఇరు రాష్ట్రాల సహకరించుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రెం డు వేరువేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు రెండు రాష్ట్రాల్లో ఉన్నప్పటికీ పర్యావరణ అంశానికి సంబంధించి సహకరించేందుకు ముందుకు వచ్చినందుకు కర్ణాటక ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం కేవ లం ఏనుగులను ఇవ్వడమే కాదు, వారి హృదయాన్ని ఆంధ్ర ప్రజల కోసం తెరిచారని కొనియాడారు. కుంకీ ఏనుగులను, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను, సర్టిఫికెట్లను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అందజేశారు.

## పాక్‌కి బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబంతోపాటు కాంగ్రెస్ పార్టీదని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతామని.. అది తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు తాము కట్టుబడి పని చేస్తామన్నారు.

ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని ఆయన అభివర్ణించారు. సరళీకృత ఆర్థిక విధానాలతో బలమైన ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని రాజీవ్ గాంధీ నిలబెట్టారన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని వివరించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ ఒక్కరు ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకున్నారన్నారు. తీవ్రవాదుల ముసుగులో దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారని ఆయన సోదాహరణగా వివరించారు.

తమ దేశాన్ని తామే రక్షించుకోగలుగుతామని.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరమ్మ ఆనాడే స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంలో ప్రధాని మోదీ వెనకడుగు వేశారన్నారు. అమెరికా దేశాధ్యక్షుడు ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# ప్రపంచానికి భారత్ అందిస్తున్న వరం యోగా

మొదటి పేజీ తరువాయి

అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. బుధవారం నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర -2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు.

యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్‌కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు.. రేవంత్ రెడ్డి ఆలోచనలు..

మొదటి పేజీ తరువాయి

తలసరి ఆదాయం రూ 1.25 లక్షల నుంచి రూ .3.5 లక్షలకు రెట్టింపు కాగా, 6.8% సీఏజీఆర్‌తో ఈ పురోగతి సాధ్యమైందని అన్నారు.

ఈ విజయం వెనుక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ విధానాలు, బలమైన పారిశ్రామిక వృద్ధి ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది సమర్థవంతమైన పాలన, ధీటైన ఆర్థిక వ్యూహాలతో తెలంగాణను దేశంలో అభివృద్ధి చిహ్నంగా నిలిపిన సాక్ష్యమని అన్నారు.. అయినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని "దివాలా" రాష్ట్రంగా చిత్రీకరిస్తూ వస్తున్నారని మండిపడ్డారు. వాస్తవంగా దివాలా అయింది ఆర్థిక వ్యవస్థ కాదు, ఆయన ఆలోచనలే అని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ నిరూపిత విజయాలను విస్మరించి, బీఆర్ఎస్ వేసిన బలమైన పునాదిని కొనసాగించకపోవడం అంటే ప్రజలను తప్పుదారి పట్టించడమే కాదు, తెలంగాణ ప్రగతిని అవమానించడమే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలన సాధించిన ఈ ఆర్థిక విజయం దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.

# కాళేశ్వరం విచారణకు హాజరువుతా

మొదటి పేజీ తరువాయి

గతంలో దేవరాయాంజాల్ భూముల విషయంలో కేసీఆర్ చేసిన తప్పే.. నేడు నువ్వు చేస్తున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ మండిపడ్డారు. నువ్వు మమల్ని బెదిరిస్తే భయపడమన్నారు. కేంద్రంలో తమ పార్టీనే అధికారంలో ఉందని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. నీ చిట్టా అంతా తమ చేతిలో ఉందన్నారు. నీ దిక్కుమాలిన చిల్లర గాళ్ళతో మాట్లాడిస్తే తాను వెనక్కి పోనంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. అయితే ఈ బ్యారేజీలోని పలు పిల్లర్లు 2023లో కుంగాయి. ఈ అంశం నాటి ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాస్త్రంగా మలుచుకుంది. 2024లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే.. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో ఈ బ్యారేజీ నిర్మాణంపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇక ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది.

అనంతరం ఈ అంశంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పీసీ ఘోష్ సారథ్యంలో విచారణ కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ విచారణలో భాగంగా పలువురు ఉన్నతాధికారులతోపాటు సిబ్బందిని సైతం ప్రశ్నించింది. అలాగే పలువురు స్వచ్ఛందంగా ఈ విచారణకు హాజరై.. పలు విషయాలను జస్టిస్ పీసీ ఘోష్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్‌తోపాటు ఆయన కేబినెట్‌లో మంత్రులుగా వ్యవహరించిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు కమిషన్ నోటీసులు జారీ చేసింది.

జూన్ 5వ తేదీన కేసీఆర్, జూన్ 6వ తేదీన హరీశ్ రావు.. అలాగే జూన్ 9వ తేదీన ఈటల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ కేబినెట్‌లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పని చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కాలపరిమితి ఇటీవల ముగిసింది. అయితే మరో రెండు నెలలు పొడిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ విచారణకు సంబంధించిన నివేదిక దాదాపుగా సిద్ధమైందని తెలుస్తుంది.

## పాలన చేతగాక కమిషన్లు, నోటీసుల పేరుతో కుట్రలు.. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ విమర్శ

మొదటి పేజీ తరువాయి

ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు నల్గొండకు వెళ్లిన కేటీఆర్.. అక్కడ మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వంలో 20 నుంచి 30 శాతం కమీషన్లు, పర్సంటేజీలు ఇవ్వకపోతే ఏ పని జరగదని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి చాంబర్ ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే పాలన చేతగాక ప్రజలకు ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దమ్ము లేక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిలపడిందని విమర్శించారు.

కాళేశ్వరం ప్రాజెక్టును ఒక విఫల ప్రయోగంగా చూపించే బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు వచ్చాయని మండిపడ్డారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూదిపింజల్లా తేలిపోతాయని స్పష్టం చేశారు. దేశంలోని న్యాయవ్యవస్థ మీద తమకు అపార గౌరవం ఉందని.. ముమ్మాటికీ ధర్మమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తెలంగాణకు మేలు చేసిన వారిని దేవుడు కాపాడుతాడన్న నమ్మకం ఉందన్నారు.

## విశాఖలో సెమీ రింగ్‌రోడ్డు నిర్మిస్తాం: మంత్రి నారాయణ



భోగాపురం ఎయిర్‌పోర్టు వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ ఎయిర్‌పోర్టును అనుసంధానం చేస్తూ 22 రోడ్లు ప్రతిపాదించామని, వాటిలో 15 రోడ్లు పూర్తి అవుతున్నాయని తెలిపారు. 115 రోజుల్లో మిగిలిన ఆరు రోడ్లకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసి, జాతీయ రహదారి సంస్థతో సమన్వయం చేసుకొని పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులపై మంత్రి మీడియాతో మాట్లాడారు.

"టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలంటే రూ.7వేల కోట్లు కావాలి. వైకాపా హయాంలో అప్పులు చేసి వాటిని పక్కదారి పట్టించారు. 2014-2019 మధ్య 7లక్షల టిడ్కో ఇళ్లు ప్రతిపాదించాం. అవి వైకాపా హయాంలో ఆగిపోయాయి. కేవలం 2లక్షల ఇళ్లు కూడా పూర్తిచేయలేకపోయారు. ఎంత ఖర్చయినా మహిళలకు టిడ్కో ఇళ్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. ఈ దసరాకి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తాం.

ప్రతి ఇంటికి నీరిచ్చేలా 2021లో అమృత్ పథకం కోసం కేంద్రం నిధులిస్తే వైకాపా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి మళ్లీ నిధులు వచ్చేలా చేశారు. రూ. 834 కోట్ల పనులు అమృత్ పథకం కోసం నిర్దేశించాం. కొద్ది నెలల్లో అమృత్ పథకం ద్వారా సర్ఫేస్ వాటర్ వస్తాయి. విశాఖ మెట్రోకి సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలుపెడతాం. డబుల్ డెక్కర్ మెట్రో కింద డీపీఆర్ ఇచ్చాం. కోటి మంది ప్రజలు ఉన్న హైదరాబాద్‌కు రింగురోడ్డు ఉంది. అదే తరహాలో విశాఖలో సెమీ రింగ్‌రోడ్డు నిర్మిస్తాం"అని మంత్రి నారాయణ తెలిపారు.

## మావోయిస్టులపై విజయం సాధించాం : ప్రధాని మోడీ

మొదటి పేజీ తరువాయి

దేశంలో ప్రజలకు శాంతియుత జీవనాన్ని అందించడం కోసం మావోయిస్టులను, మావోయిజాన్ని తొలగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని తన ఎక్స్ ఖాతా వేదికగా ట్వీట్ చేశారు. కాగా కాసేపటి క్రితమే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. 2026 మార్చి 31వ తేదీ నాటికి దేశంలోనే మావోయిస్టులు లేకుండా చేస్తామని తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ ద్వారా ఇప్పటివరకు 84 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 50 మందికి పైగా అరెస్ట్ చేశామని చెప్పారు. మావోయిస్టు పార్టీ ఉద్యమానికి నంబాల కేశవరావు వెన్నెముకగా ఉన్నారని చెప్పారు.

# అవును.. పాకిస్థాన్ కోసం పని చేశా

అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి అంటూ దేశద్రోహం కేసులో అరెస్ట్ అయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు. ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తరచుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నారన్నారు.

జ్యోతి షాకింగ్ కామెంట్స్ : ట్రావెల్ విత్ JO అనే యూట్యూబ్ ఛానల్ ఉన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్తాన్ వెళ్లడానికి వీసా పొందడానికి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌కు వెళ్లినట్లు తెలిపింది. అక్కడ అహ్సన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని, తన మొబైల్ నంబర్ తీసుకొని తరచుగా అతనితో మాట్లాడేదానినని, రెండుసార్లు పాకిస్థాన్‌కు కూడా వెళ్లానని తెలిపింది. అక్కడ డానిష్ తనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశాడని, అంతేకాకుండా తన ప్రయాణానికి కూడా ఏర్పాట్లు చేశాడని విచారణలో చెప్పింది. డానిష్ ద్వారా పరిచయమైన అలీ హసన్ అనే వ్యక్తి తనకు పాకిస్థాన్ నిఘా అధికారులుగా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే ఇద్దరు వ్యక్తులను పరిచయం చేశాడని తెలిపింది. షకీర్ మొబైల్ నంబర్‌ను తన మొబైల్‌లో 'జాట్ రాధావన్' అనే పేరుతో సేవ్ చేసుకున్నానని.. అందువల్ల తనను ఎవరూ అనుమానించలేదని తెలిపింది.

త్రివిధ దళాల వివరాలను.. :భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తాను వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లతో టచ్‌లోనే ఉన్నానని.. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సమాచారాన్ని వారికి షేర్ చేసేదానినని జ్యోతి మల్హోత్ర ఒప్పుకుంది. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌లో డానిష్‌ను తాను చాలాసార్లు కలిసినట్లు తెలిపింది. త్రివిధ దళాల వివరాలను పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన కార్యకర్తలతో, ముఖ్యంగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ (PIOలు)గా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే వ్యక్తులతో అత్యంత సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అధికారుల విచారణలో అంగీకరించింది. ఎవరికి అనుమానం రాకుండా స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వేరే IDలను ఇందుకు ఉపయోగించింది. అట్టారి, రాజస్థాన్ సరిహద్దుల్లో దళాల మోహరింపునకు సంబంధించిన రహస్య వివరాలను షకీర్‌తో షేర్ చేసినట్లు విచారణలో తాను చేసిన తప్పులను ఒప్పుకుంది

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



మోత్కూర్ ,21 మే (క్రాంతి న్యూస్ ): మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి ఐటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వయోజన ఓటు హక్కు, రక్షణ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి , యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ కారుపోతుల వెంకన్న మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు,బుషిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, మార్కెట్ డైరెక్టర్ సమీర్.తాండా సత్తయ్య, పల్లపు సమ్మయ్య,గుండు శ్రీను అన్నెపు నర్సింహా,గుండ రాములు, ఖలీల్ ,శేఖరా చారి, గడ్డం సోమనర్సయ్య,స్వామి రాయుడు,మున్నీరు,మెంట నాగేష్,అయాజ్,పురుగుల యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో ప్రజాప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారు: మల్లు రవి



హైదరాబాద్ ,21 మే (క్రాంతి న్యూస్ ): తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో కలిసి బీఆర్‌ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్, టీడీపీ కలిసి పోటీ చేయబోతున్నాయని, ఈ మూడు పార్టీలు కలిసి రాష్ట్రంలో మళ్లీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని హాట్ కామెంట్స్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకు వెళ్లారని, బిహార్ మాజీ సీఎం లాలుప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లలేదా? కేసీఆర్ చట్టానికి అతీతులా అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పారు. విద్యుత్ కమిషన్ విషయంలో కేసీఆర్ తప్పు చేశారని, ఇప్పుడైనా కేసీఆర్ కాళేశ్వరం కమిషన్‌కు సహకరించాలని సూచించారు.

# ప్రధాని మోదీ నేతృత్వంలో వేగంగా దేశాభివృద్ధి: భాజపా



సికింద్రాబాద్ ,21 మే (క్రాంతి న్యూస్ ): ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని సికింద్రాబాద్ మహంకాళి భాజపా జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన రైల్వే స్టేషన్లను 22న ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించనునట్లు తెలిపారు. అందులో భాగంగా తెలంగాణలో బేగంపేట, వరంగల్, కరీంనగర్ రైల్వే స్టేషన్లను ప్రారంభించనున్నట్లు చెప్పారు. అమృత్ భారత్ రైల్వేస్టేషన్స్ ప్రాజెక్టులో భాగంగా రూ. 26 కోట్లతో బేగంపేట రైల్వే స్టేషన్‌ను అన్ని విధాలుగా ఆధునికీకరించినట్లు తెలిపారు. విమానాశ్రయాన్ని తలపించే విధంగా బుకింగ్ కార్యాలయం, వెయిటింగ్ హాల్, లిఫ్టులు, అధునాతన ఎస్కలేటర్లు, మరుగుదొడ్లు, లైటింగ్, ప్లాట్‌ఫాం సెంటర్లను అధునాతన పద్ధతిలో తీర్చిదిద్దినట్లు చెప్పారు. కేవలం మహిళలతోనే కొనసాగే బేగంపేట రైల్వే స్టేషన్ ఒక ప్రత్యేక రైల్వే స్టేషన్ అని అన్నారు. బేగంపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి భాజపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన ప్రమాదం..



సూర్యాపేట ,21 మే (క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అత్యవసర ల్యాండింగ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో అప్రమత్తమైన పైలట్ వాతావరణ శాఖ సూచన మేరకు కోదాడలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. కోదాడ నుంచి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ వెళ్తున్నారని తెలుస్తోంది.

# ఇకపై టీచర్లకు ఏడాదికి రెండు సార్లు శిక్షణ

## : మంత్రి సీతక్క




హైదరాబాద్ ,21 మే (క్రాంతి న్యూస్ ): ఆదివాసీ గిరిజన విద్యార్థులు తమ ప్రత్యేకతను కాపాడుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. మన ప్రత్యేకతను కోల్పోతే మన అస్తిత్వం కనుమరుగవుతుంది అదే జరిగితే మన అభివృద్ధిని ఎవరూ పట్టించుకోరని చెప్పారు. ఆదివాసీ గిరిజనులు తమ అస్తిత్వాన్ని పరిరక్షించుకోవాలని విద్యాసంస్థల్లో ఎస్టీల ప్రత్యేక సంస్కృతిని కాపాడాలన్నారు. ఆదివాసీ గిరిజనులో సాంస్కృతిక మార్పు జరగ కూడదని గిరిజన విద్యాసంస్థల్లో బోధిస్తున్న ఇతర వర్గాల టీచర్లు తమ సంస్కృతి సాంప్రదాయాలను గిరిజన విద్యార్థుల మీద రుద్ద వద్దని చెప్పారు. చదువుతోపాటు ఆదివాసి గిరిజన సంప్రదాయాలు నేర్పించాలని సూచించారు. ఇవాళ బంజారాహిల్స్ లోని కొమురం భీం ఆదివాసి భవన్ లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అకడమిక్ సక్సెస్ మీట్ 2025 కార్యక్రమానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టెన్త్, ఇంటర్, ఎంసెట్, జేఈ మెయిన్స్ లో ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యా సంస్థల విద్యార్థులను సన్మానించారు. చదువులో సత్తా చాటిన గిరిజన విద్యార్థులకు, గిరిజన విద్యా సంస్థల సిబ్బందికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

టీచర్లకు ఏడాదికి రెండు సార్లు శిక్షణ:

విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని 8 ఏళ్ల తర్వాత డైట్ ఛార్జీలు, పదహారేళ్ల తర్వాత కాస్మొటిక్ ఛార్జీలు పెంచినట్లు చెప్పారు. ఎస్టీ విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అందుకే గిరిజన విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుతోందన్నారు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ ఏడాది నుంచి ఏడాదికి 2 సార్లు టీచర్స్ కు శిక్షణ ఇవ్వనున్నామని పాఠశాలలు ప్రారంభమయ్యే సమయంలో ఒక దఫా దసరా సంక్రాంతి మధ్యలో రెండో దఫా ట్రైనింగ్ ఇస్తామని వెల్లడించారు.

బీఆర్ఎస్ పాలనలో ఐటీడీఏలు నిర్వీర్యం:

2014 వరకు మన జాతుల మీద, గిరిజన సంస్కృతి మీద పరిశోధన జరిగిందని గత పది సంవత్సరాల్లో మన సంస్కృతిపై అధ్యయన పరిశోధనలు తగ్గిపోయాన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఐటీడీఏలు నిర్వీర్యం అయ్యాయని వీటిని తిరిగి బలోపేతం చేయాలని సీఎం సూచించారన్నారు. పది, ఇంటర్ తరువాత స్టూడెంట్స్ గైడెన్స్ దొరకట్లేదని సరైనా మర్గదర్శతక్వం అవసరం అన్నారు. మనల్ని మనం గౌరవం వించుకోవాలనే మొదటిసారిగా ప్రతిభా పురస్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ప్రతిభా పురస్కారాలు అందుకోలేక పోయిన విద్యార్థులు మరింత పట్టుదలతో చదవాలని సూచించారు. ట్రైబల్ అని చెప్పుకుంటే సమాజంలో చిన్న చూపు చూస్తారనే భయం ఇప్పటి విద్యార్థులుల్సలో ఉందని అయితే వీటికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. మన జాతుల నుంచి ఐఏఎస్, ఐపీఎస్, ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నారని చెప్పారు. మనం ఎవరికీ తక్కువ కాదని తెలిపారు.

# మాడ్ అడవుల్లో మరో భారీ ఎన్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి

ఎవరు ఈ నంబాల కేశవరావు..?

మావోయిస్టు పార్టీ ఆర్మీ చీఫ్.. దళపతి నంబాల కేశవరావు మరణించినట్టు తీవ్ర ప్రచారం జరుగుతోంది. నక్సల్బరి సిక్కోలు బిడ్డ నంబాల కేశవరావు 1955 లో శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియన్నపేట గ్రామంలో జన్మించారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదివారు. ఆయన కబడ్డీ క్రీడాకారుడు. ఆయన వామపక్ష విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. సీపీఐ -ఎంఎల్ (పీపుల్స్ వార్) 1980లో శ్రీకాకుళంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ కు నాయకత్వం వహించారు. అప్పుడు ఆర్ఎస్ ఎస్, ఆర్ఎస్ యూ మధ్య ఘర్షణలో మాత్రమే కేశవరావు అరెస్టు అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆయన పోలీసులకు చిక్కలేదు. ఆయన పుట్టిన ఊరు జియన్నపేటలో ఆయన పేరిట ఆస్తి లేదు. వరంగల్ ఆర్ఈసీలో ఇంజనీరింగ్ విద్యలో చేరాడు. అప్పుడే ఆయన మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితు డయ్యాడు .1984లో ఆయన ఎం టెక్ చదువుతూ నక్సలైట్ల ఉద్యమంలో చేరాడు. అప్పటి నుంచి ఆయన నక్సలైట్ల ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. మార్క్సిజం -లెనినిజం- మావోయిజం భావజాలానికి బలంగా కట్టుబడి ఉన్నాడు. అతను 1970ల నుంచి నక్సలైట్ ఉద్యమంలో పాల్గొన్నాడు . 1980లో ఆంధ్రప్రదేశ్‌లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్ ఏర్పడినప్పుడు, అతను కీలక నిర్వాహకులలో ఒకడు.

మన్యంలో తొలి కమాండర్

తూర్పు గోదావరి విశాఖపట్నం జిల్లాల్లోకి ప్రవేశించిన తొలి కమాండర్ ఆయన. రావు , మల్లోజుల కోటేశ్వరరావు ( కిషన్జీ) మల్లుజోల వేణుగోపాల్, మల్లా రాజి రెడ్డిలతో కలిసి 1987లో బస్తర్ అడవులలో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం (ఎల్టీటీఈ) మాజీ యోధుల బృందం నుండి ఆకస్మిక దాడుల వ్యూహాలు, జెలటిన్ నిర్వహణలో శిక్షణ పొందారు. 1992లో, ఆయన పూర్వపు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్- లెనినిస్ట్) పీపుల్స్ వార్ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు . 2004లో, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) పీపుల్స్ వార్ మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీఐ) విలీనం ద్వారా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఏర్పడినప్పుడు , సైనిక వ్యూహాలు పేలుడు పదార్థాల వాడకంలో, ముఖ్యంగా ఐఈడీల వాడకంలో తన నైపుణ్యం కారణంగా కేశవరావు పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా , పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. నంబాల కేశవ రావుకు అనేక పేర్లు ఉన్నాయి. బసవరాజు, గగన్న అని పిలుస్తారు ఒక భారతీయ మావోయిస్టు రాజకీయవేత్త , కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి ప్రస్తుతం భారత జాతీయ దర్యాప్తు సంస్థ మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నారు. సీపీఐ (మావోయిస్టు) సెంట్రల్ మిలిటరీ కమిషన్ చీఫ్. 2018 నవంబర్ లో ముప్పాల లక్ష్మణరావు (అలియాస్ గణపతి ) రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యాడు.

గెరిల్లా నిపుణుడిగా రికార్డులు

ఛత్తీస్‌గఢ్ , మహారాష్ట్ర, ఒడిశాలో జరిగిన దాదాపు అన్ని ప్రధాన మావోయిస్టు దాడుల వెనుక కూడా అతను ఉన్నట్లు అనుమానిస్తున్నారు . 2010లో ఛత్తీస్ గఢ్ జరిగిన ల్యాండ్ మైన్ పేలుళ్లలో 76 మంది సీఆర్పీఎఫ్ జవానులను మట్టు పెట్టిన ఘటనలో కేశవరావు కీలకపాత్ర పోషించినట్లుగా స్పష్టమైంది. అయనపై కోటిన్నర రూపాయిల రివార్డు కూడా ఉంది.2010 నుంచి కేశవరావును పట్టుకునేందుకు అటు కేంద్ర బలగాలు, ప్రత్యేక పోలీస్ బలగాలు కూడా ప్రయత్నిస్తూనే వచ్చాయి. పోలీసులు జరిపిన పలు ఎన్ కౌంటర్ల నుంచి నంబాల తప్పించుకున్నారు. చివరకు బుధవారం జరిగిన పోలీసుల ఎదురుకాల్పులలో నంబాల కేశవరావు తో పాటు 31 మంది మావోయిస్టులు మృతి చెందారని ప్రచారం జరుగుతోంది ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపిన ప్రకారం, కేశవరవు గెరిల్లా యుద్ధం, కొత్త రకాల ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్‌ల వినియోగంలో బలమైన సైనిక వ్యూహాలను కలిగి ఉన్నాడు . అతను క్షేత్ర వ్యూహంలో దూకుడుగా ఉండటమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని అరకులో తెలుగుదేశం పార్టీ నాయకుడు కిడారి శరవేశ్వర్ రావు హత్యకు కేశవరావే కారణమని పోలీసు వర్గాల సమాచారం . 2010లో దంతేవాడలో జరిగిన మావోయిస్టు దాడిలో 76 మంది సీఆర్‌పిఎఫ్ సైనికులు మరణించారు, జీరామ్ ఘాటి దాడిలో మాజీ రాష్ట్ర మంత్రి మహేంద్ర కర్మ ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ నాయకుడు నంద్ కుమార్ పటేల్ సహా 27 మంది మరణించారు.. ఈ దాడులన్నింటిలోనూ కేశవరావు వ్యూహం ఉన్నట్టు పోలీసులు చెబుతుంటారు. ఇక అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పై అలిపిరి బాంబ్ బ్లాస్ట్ కు, బలిమెలలో సిఆర్పీఎఫ్ సిబ్బంది ఊచకోతకు కేశవరావే ప్రధాన సూత్రధారి.


# మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోండి..

## సీపీఐ నారాయణకు ఎమ్మెల్సీ అద్దంకి కౌంటర్



హైదరాబాద్ ,21 మే (క్రాంతి న్యూస్ ): హైదరాబాద్ వేదికగా జరుగుతోన్న మిస్ వరల్ట్ పోటీలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. అందాల భామల వెనుక అధికారులు, మంత్రులు సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్పొరేట్ కంపెనీకి అమ్ముడు పోయారని.. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెంచుకుండా ఇలా మిస్ వరల్డ్ పోటీలకు రూ.కోట్లలో ఖర్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అందాల పోటీల విషయంలో మంత్రులు పాల్గొన్నారన్న విమర్శలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. శాఖ పరమైన సంబంధాలు ఉన్న అధికారులు ఆ ఈవెంట్‌లో తప్పక పాల్గొనాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. మంత్రులు, అధికారులపై నారాయణ చేసిన వ్యాఖ్యలు బీజేపీ , బీఆర్ఎస్ ఇచ్చే స్టేట్‌మెంట్లకు ఊతమిచ్చేలా ఉన్నాయని ఫైర్ అయ్యారు. మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా చాటుతున్నారనే విషయాన్ని అన్ని పార్టీలు గమనించాలని అద్దంకి దయాకర్ అన్నారు.

## ఏపీ ప్రభుత్వ కార్యాలయంలో అగ్నిప్రమాదం.. విధుల్లో 300 మంది ఉద్యోగులు



మంగళగిరి,21 మే (క్రాంతి న్యూస్ ): ఏపీ ఆర్థికశాఖ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. మంగళగిరి లో ఉన్న నిధి భవన్ లోని సెకండ్ ఫ్లోర్లో మంటలు వ్యాపించడంతో ఉద్యోగులంతా భయంతో పరుగులు తీశారు. ప్రమాద సమయంలో భవనంలో 300 మంది ఉద్యోగులు ఉన్నారు. ఈ ప్రమాదంలో కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లు, దస్త్రాలు కాలిపోయి ఉండవచ్చని తెలుస్తోంది.


రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల జీతభత్యాలు, వివిధ శాఖలకు సంబంధించిన ఆదాయ, వ్యయాల బిల్లులు కూడా కాలిపోయినట్లు సమాచారం. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. సెంట్రల్ ఏసీలో షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్నిప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది మినహా ఇతరులను లోపలికి అనుమతించకపోవడంతో.. ప్రమాద తీవ్రత గురించిన సమాచారం తెలియడం లేదు. ఈ అగ్నిప్రమాదంపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## చల్లని కబురు.. ఏపీకి ముందుగానే నైరుతి రుతుపవనాలు



ఏపీ ,21 మే (క్రాంతి న్యూస్ ): రైతులకు చల్లని కబురు.. నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌ను ముందుగానే పలకరించబోతున్నాయి.. కేరళ తీరాన్ని ముందుగానే తాకనున్నాయి నైరుతి రుతుపవనాలు.. ఐదు రోజులు ముందుగానే నైరుతి రుతుపవనాలు వస్తాయని ఇప్పటికే ఐఎండీ అంచనా వేసింది.. దక్షిణ, మధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో విస్తరించి చురుగ్గా కదులుతున్నాయి రుతుపవనాలు.. ఇక, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో వచ్చే వారం రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది.. కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, వైఎస్సార్ కడప, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో నేడు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని.. ఈ సమయంలో తీరం వెంబడి గంటకు 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది వాతావరణశాఖ..కాగా, ఇప్పటికే తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లోనూ పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు.. మరికొన్ని చోట్ల అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు.. అయితే, ఈ సారి వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాలపై రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు..

## మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి..?



ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో చోటు చేసుకున్న భారీ ఎన్‌కౌంటర్‌లో 28 మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. వీరిలో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు(67) మృతి చెందినట్లు తెలుస్తోంది. బసవరాజు ఉన్నారన్న సమాచారంతోనే మాఢ్ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టిముట్టినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మావోయిస్టులు, భద్రతా బలగాలకు ఎదురుకాల్పులు జరిగాయి. నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. ఈయన తండ్రి ఉపాధ్యాయుడు. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చదివారు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులయ్యారు. పీపుల్స్ వార్ వ్యవస్థాపకుల్లో నంబాల కేశవరావు ఒకరు. 2018లో గణపతి రాజీనామాతో మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మృతి ఘటనకు నంబాల సూత్రధారి. గెరిల్లా యుద్ధ వ్యూహాలు రచించడంలో కేశవరావు దిట్ట. ఐఈడీల వినియోగంలోనూ ఆయన నిపుణుడు. కేశవరావుపై రూ. 1.5 కోట్ల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## భయపెట్టి పాలించడం మూర్ఖత్వం ..!



అనంతపురం ,21 మే (క్రాంతి న్యూస్ ): ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌ల సమావేశంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి.. ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందన్న ఆయన.. భయపెట్టి పాలన చేయాలనుకోవడం మూర్ఖత్వం అన్నారు.. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదని హితవుచెప్పారు.. అసలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో మద్యం కుంభకోణం జరగలేదని స్పష్టం చేశారు.. కట్టుకథలతో మద్యం కుంభకోణం జరిగిందని టీడీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.. ఇక, వైఎస్ జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణమైన విషయం అన్నారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా.. ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి విదేశీ నిధులు ఆపడం దుర్మార్గం అని ఫైర్ అయ్యారు.. హంద్రీనీవా లైనింగ్ పనులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి..

కాగా, ఏపీ ప్రభుత్వంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. మంగళవారం రోజు సంచలన వ్యాఖ్యలుచేసిన విషయం విదితమే.. ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూనే అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.. ఇప్పుడు ఉన్న అధికారులు అన్యాయమైన పనులు చేస్తే.. రేపు మళ్లీ మన రోజు వస్తుంది.. ఇప్పుడు పేర్లు రాసిపెట్టుకొంది.. రిటైర్డ్ అయినా.. విదేశాలకు పారిపోయినా.. తీసుకొచ్చిన సినిమా చూపిస్తామంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే..

## కోటి మంది సభ్యత్వాలు ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ టీడీపీ - మంత్రి గొట్టిపాటి



పల్నాడు ,21 మే (క్రాంతి న్యూస్ ): పల్నాడు జిల్లా నరసరావుపేటలో టీడీపీ మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించింది. పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోటి మంది సభ్యత్వాలు ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ టీడీపీ అని తెలిపారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమంపై బాధ్యత తీసుకుంటుందని, ఏ కార్యకర్త ఆపదలో ఉన్నా ఆదుకుంటుందన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడును అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందని, కార్యకర్తలు, నేతలకు పార్టీ ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్ల పరిశీలన



విశాఖపట్నం ,21 మే (క్రాంతి న్యూస్ ): విశాఖపట్నం బీచ్ ఒడ్డున జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై హోం మంత్రి వంగలపూడి అనిత బుధవారం సమీక్షించారు. జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ , పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్జి , జేసీ మయూర్ అశోక్ తో కలిసి బీచ్ రోడ్ లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. యోగా డేకు భారీగా ప్రజలు రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రధాని పర్యటనలో అధికారులు సమన్వయంగా సమర్థవంతంగా పని చేయాలని ఆదేశించారు

## పుష్ప మూవీలో మంగళం శ్రీను లాంటి వ్యక్తి..! మాజీ మంత్రి అనిల్‌పై రూప్ కుమార్ సెటైర్లు..



నెల్లూరు ,21 మే (క్రాంతి న్యూస్ ): మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పై నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. మాజీ మంత్రి అనిల్ ని పుష్ప మూవీలో మంగళం శ్రీను తో పోల్చి విమర్శలు గుప్పించారు.. కరోనా సమయంలో ఓ హాస్పిటల్ యాజమాన్యాన్ని బెదిరించి మాజీ మంత్రి అనిల్ లక్షల రూపాయలు దండుకున్నారు.. 7 లక్షల రూపాయలకి షిఫ్ట్ ఆపరేటర్ పోస్ట్ అమ్ముకున్నాడు.. అలాంటి వ్యక్తి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి (VPR) మీద విమర్శలు చెయ్యడం దారుణం అన్నారు.. ఇరిగేషన్ పనుల్లో కమిషన్స్ పేరుతో అనిల్ కోట్ల రూపాయలు దోచుకున్నారు.. బర్రెల సంత దగ్గర మాజీ మంత్రి అనిల్ కోటి రూపాయలు తీసుకున్నారని ఆరోపించారు.. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వందల కోట్లు సంపాదించాడు.. అధికారం పోయిన తర్వాత చెన్నై కి వెళ్లి దాక్కున్నాడని.. దుబాయ్ లో పెట్టుబడులు పెడుతున్నాడని మండిపడ్డారు.

కూల్ డ్రింక్ షాప్ దగ్గర టైమ్ పాస్ చేస్తున్న అనిల్ ని రాజకీయాల్లోకి తీసుకొచ్చి కార్పొరేటర్ గా గెలిపిస్తే.. క్యాడర్ కి ద్రోహం చేశాడని దుయ్యబట్టారు రూప్‌కుమార్.. ఓ క్రికెట్ బుకీ 2014లో అనిల్ కి 5 లక్షలు పార్టీ ఫండ్ ఇచ్చిన మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి అనిల్ చేసిన పాపాన్ని నేను మోస్తున్నాను.. అన్నారు.. ఇక, క్వార్జ్ రవాణాపై నెల్లూరు డిప్యూటీ రూప్ కుమార్ స్పందిస్తూ.. క్వార్జ్ కి సంబంధించిన పరిశ్రమ VPR పెడుతుంటే మాజీ మంత్రి కావాలనే విమర్శలు చేస్తున్నాడు అని దుయ్యబట్టారు.. VPRకి సంబందించిన కంపెనీ ఒక్కటే క్వార్జ్ ని రవాణా చెయ్యడం లేదు.. అనేక సంస్థలు రవాణా చేస్తున్నాయన్న ఆయన.. మాజీ మంత్రి అనిల్ కి.. వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురంలో ఉండే క్వార్జ్ కి ఏం సంబంధం..? అని నిలదీశారు.. గత ప్రభుత్వంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగింది కాబట్టే.. ఫైన్స్ వేశారు.. ఈ ప్రభుత్వంలో యే మైన్ మీదా ఫైన్స్ వెయ్యలేదని తెలిపారు.. మరోవైపు.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్తే.. మనమే సీఎం అని చెప్పుకున్న వ్యక్తి అనిల్ కుమార్ యాదవ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు రూర్ కుమార్ యాదవ్..

## గంగమ్మ జాతరకు సీఎం చంద్రబాబు..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు కుటుంబ సమేతంగా చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు.. నేడు కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగనుంది.. ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగ అమ్మవారికి కుటుంబ సమేతంగా దర్శించుకోనున్నారు సీఎం చంద్రబాబు.. జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.. ఇక, కుప్పం పర్యటన ముగించుకొని సాయంత్రం తిరిగి అమరావతికి చేరుకోనున్నారు సీఎం చంద్రబాబు

తిరుపతి శ్రీ గంగమాంబ ఆలయ ప్రధాన దేవత ప్రసన్న గంగమ్మకు సాంప్రదాయ పట్టు వస్త్రాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు, కుటుంబ సభ్యులు ఇవాళ కుప్పం రాబోతున్నారు.. ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పోలీసు సూపరింటెండెంట్ మణికంఠ చందోలు ఇప్పటికే సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైసెన్సింగ్ (ASL) విధానాలను అధికారులు సమీక్షించారు, ద్రవిడియన్ యూనివర్సిటీ మైదానంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు.. ప్రసన్న గంగమ్మ ఆలయం వద్ద ట్రాఫిక్ నిబంధనలు మరియు భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ మరియు ఎస్పీ సమీక్షించారు.

# రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



కరీంనగర్ ,21 మే (క్రాంతి న్యూస్ ): : కరీంనగర్ పట్టణంలోని రాజీవ్ చౌక్‌లో ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం రాజీవ్ చౌక్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సుడా నిధులతో కూడలి అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, వైద్యులు అంజన్ కుమార్ పాల్గొన్నారు.

# రాత్రి వేళ కోల్‌కతాలో డ్రోన్ల లాంటి వస్తువుల కలకలం.. పోలీసుల అప్రమత్తం



కోల్‌కతా,21 మే (క్రాంతి న్యూస్ ): పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా నగరంలో ఇటీవల రాత్రి వేళల్లో ఆకాశంలో డ్రోన్లను పోలిన వస్తువులు కనిపిస్తుండటం కలకలం రేపింది. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో నగర పోలీసులు ఈ ఘటనపై అప్రమత్తమయ్యారు. గూఢచర్యంతోపాటు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నగరంలోని హేస్టింగ్స్ ప్రాంతం, విద్యాసాగర్ సేతు తదితర ప్రాంతాల్లో దాదాపు 10 డ్రోన్ల లాంటి వస్తువులు ఆకాశంలో ఎగురుతూ కనిపించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై నివేదిక అందిందని.. దర్యాప్తు కొనసాగుతోందని రక్షణ శాఖ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఈ అంశంపై కేంద్రం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుంచి నివేదిక కోరినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు.

ఈ డ్రోన్లను పోలిన వస్తువుల కదలికలను హేస్టింగ్ పోలీసుస్టేషన్ పోలీసులు మొదట గుర్తించారు. వీటికి డ్రోన్లతో పోలికలు ఉన్నట్లు వారు చెబుతున్నారు. దక్షిణ 24 పరిగణాల జిల్లాలోని మహేస్థల వైపు నుంచి ఇవి వచ్చాయని తెలిపారు. ప్రత్యేక టాస్క్ ఫోర్స్, కోల్‌కతా డిటెక్టివ్ విభాగాలు దీనిపై దర్యాప్తు ప్రారంభించాయని వెల్లడించారు. ఈ డ్రోన్లు ఎవరికి సంబంధించినవి? వీటితో ఎవరైనా గూఢచర్యానికి పాల్పడుతున్నారా? అనే విషయాలు దర్యాప్తులో తేలుతాయని అధికారులు తెలిపారు.

# సెలవుల్లో పనిచేయడానికి లాయర్లు ఇష్టపడటం లేదు: సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్



దిల్లీ,21 మే (క్రాంతి న్యూస్ ): కోర్టుల్లో కేసులు పేరుకుపోతున్న అంశంపై భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. లాయర్లు సెలవు దినాల్లో పని చేయడానికి ఇష్టపడటం లేదన్నారు. వేసవి సెలవుల అనంతరం తన కేసును విచారించాలని ఓ న్యాయవాది కోరారు. సీజేఐ జస్టిస్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనానికి ఆ అభ్యర్థన ఆగ్రహం తెప్పించింది. "న్యాయమూర్తులు సెలవుల్లో పనిచేస్తున్నారు. అయినా సరే పెండింగ్ కేసుల విషయంలో మమ్మల్ని నిందిస్తున్నారు. కానీ, సెలవుల్లో పనిచేయడానికి ఇష్టపడనిది న్యాయవాదులే" అని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో పనిచేసే ధర్మాసనాలకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు నోటిఫికేషన్ కూడా ఇచ్చింది.

భారత 52వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గతవారం బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. 2019 మే 24న ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఆరేళ్లలో సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. 370 అధికరణం రద్దు, ఎన్నికల బాండ్ల రద్దు, పెద్దనోట్ల రద్దు, ఎస్సీల వర్గీకరణ వంటి అనేక సంచలనాత్మక కేసులలో తీర్పులు వెలువరించారు. సీజేఐగా ఆయన ఈ ఏడాది నవంబరు 23 వరకు కొనసాగుతారు.

# మాజీ ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్‌కు సుప్రీం కోర్టులో ఊరట



న్యూఢిల్లీ,21 మే (క్రాంతి న్యూస్ ): డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసిన కేసులో మాజీ ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్ పూజా ఖేద్కర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. సుప్రీం కోర్టు బుధవారం ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తు సంస్థలకు ఖేద్కర్ సహకరించడం లేదని ఢిల్లీ హైకోర్టు ఆమెకు బెయిల్ నిరాకరించడంతో పూజా ఖేద్కర్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఆమె పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బీవీ నాగరత్న ఢిల్లీ హైకోర్టు తీర్పుపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

"సహకరించకపోవడం అనడంలో అర్థం ఏంటి..? ఆమె మర్డర్ చేయలేదు. ఇదేమీ మాదక ద్రవ్యాల నేరం కాదు. ఆమె సహకరిస్తుంది." అని జస్టిస్ బీవీ నాగరత్న వ్యాఖ్యానించారు. పూజా ఖేద్కర్ 2023 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్. ఆమెపై అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, తన హోదాకు మించిన సౌలతులు కోరారని, తప్పుడు డిజెబిలిటీ, ఓబీసీ సర్టిఫికెట్లు సమర్పించి సివిల్స్‌కు ఎంపికయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఖేద్కర్ ట్రైనింగ్‌ను నిలిపివేస్తూ యూపీఎస్సీ ఆదేశాలు ఇచ్చింది. ఖేద్కర్‌పై నకిలీ డిజెబిలిటీ, ఓబీసీ సర్టిఫికెట్లు సమర్పించారనే ఆరోపణలున్నాయి.

పూజా ఖేద్కర్ డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసినట్టు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) గుర్తించింది. దీంతో ఆమెపై ఢిల్లీ పోలీసులకు కంప్లయింట్ చేసింది. యూపీఎస్సీ ఫిర్యాదు మేరకు పూజా ఖేద్కర్‌పై ఫోర్జరీ, చీటింగ్, ఐటీ యాక్ట్, డిజెబిలిటీ యాక్ట్ కింద ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు కేసు నమోదు చేశారు.

"పూజా ఖేద్కర్ డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఆమె తన పేరు, తల్లిదండ్రుల పేర్లు, ఫొటో/సంతకం, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, అడ్రస్ మార్చి.. సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్?ను క్లియర్ చేసేందుకు మోసపూరిత ప్రయత్నాలకు పాల్పడింది. దీంతో ఆమెపై చర్యలు చేపట్టాం. పోలీసులకు ఫిర్యాదు చేశాం" అని యూపీఎస్సీ అప్పట్లో ప్రకటించిన సంగతి తెలిసిందే.

# కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు శుభవార్త.. అలా రిటైర్ అయ్యేవారికి కూడా హైక్ వర్తింపు..!




క్రాంతి న్యూస్ : చాలా కాలం నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వేతన పెంపుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా మరోపక్క పెన్షనర్లలో మరో రకమైన ఆందోళనలు కొనసాగుతున్నాయి. వేతన పెంపులకు ముందు రిటైర్ అయితే ఇన్నాళ్లు పనిచేసిన కాలానికి తమకు వర్తించే లేదా వచ్చే వేతన పెంపును మిస్ అవుతామని, అది వారికి వచ్చే పెన్షన్ మొత్తంపై ప్రభావం చూపుతుందనే ఆందోళనలో ఉన్నారు. అయితే ఇప్పుడు దీనిపై ఒక శుభవార్త వచ్చింది.

తాజాగా డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ కీలక ప్రకటన చేసింది. దీని ప్రకారం వార్షిక వేతన పెంపు తేదీ జూన్ 30 లేదా డిసెంబర్ 31కి ఒక్కరోజు ముందు ఉద్యోగం నుంచి పదవీ విరమణ పొందుతున్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు సైతం ప్రస్తుతం నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వబడుతుందని స్పష్టం చేసింది. వాస్తవానికి కేంద్ర సివిల్ సర్వీసెస్ రూల్స్ 2006 ప్రకారం జూలై 1న వార్షిక వేతన పెంపు ఉంటుంది. అయితే తర్వాత 2016లో వేతన పెంపులకు రెండు తేదీలను అనుమతిస్తూ జనవరి 1, జూలై 1ని ప్రతిపాదించటం జరిగింది.

అందువల్ల జూన్ 30న లేదా డిసెంబర్ 31న రిటైర్మెంట్ పొందే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం వేతన పెంపుల ప్రయోజనం నుంచి మినహాయింపబడరని వెల్లడైంది. మద్రాస్ హైకోర్టు 2017లో ఒక కేసులో ఇచ్చిన తీర్పు తర్వాత ఈ అంశం ప్రాచుర్యం పొందింది. తొలినాళ్లలో డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ కేవలం కోర్టు ఉత్తర్వుల పొందిన కేసుల్లో మాత్రమే నోషనల్ పెంపును అందించేది. ఆ తర్వాత ఇలాంటి కేసులు అనేక కోర్టుల్లో ఫైల్ కావటంతో ఇలాంటి కేసులన్నింటికీ కొన్ని షరతుల మేరకు వారు పనిచేసిన పూర్తి సంవత్సరం మంచి పనితీరు కలిగి ఉన్న రిటైర్డ్ ఉద్యోగులందరికీ వర్తింపజేశారు.

అయితే ప్రస్తుతం మే 20, 2025న అధికారికంగా విడుదల చేసిన మెమ్నోరాండం ప్రకారం అర్హులైన అందరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నోషనల్ హైక్ వర్తింపజేశారు. న్యాయ నిపుణుల నుంచి పొందిన సలహా మేరకు వేతన పెంపుకు ఒక్క రోజు ముందు రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు సైతం నోషనల్ హైక్ అందించటం జరుగుతుందని స్పష్టం చేసింది. ఇది రిటైర్ అయ్యిన వ్యక్తులు పొందే పెన్షన్ మొత్తంపై ప్రభావం చూపటం వల్లనే అందరి దృష్టిని ఆకర్షించింది.

# గాజాపై ఇజ్రాయెల్ దాడులు..85 మంది మృతి.. నెతన్యాహుపై ఇంటా, బయటా పెరుగుతున్న విమర్శలు



గాజా,21 మే (క్రాంతి న్యూస్ ): గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ సైన్యం సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు తీవ్రమైన దాడులు జరిపింది. ఈ దాడుల్లో మొత్తం 85 మంది మరణించారని పాలస్తీనా హెల్త్ ఆఫీసర్లు వెల్లడించారు. ఉత్తర గాజాలో రెండు చోట్ల ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేసింది. ఈ దాడుల్లో ఒక ఇంట్లోని ఫ్యామిలీతోపాటు స్కూల్ లో షెల్టర్ పొందుతున్న 22 మంది చనిపోయారు.

మృతుల్లో సగం మంది స్త్రీలు, పిల్లలే ఉన్నారని పాలస్తీనా హెల్త్ ఆఫీసర్లు వివరించారు. మధ్య గాజాలోని డీర్ అల్-బలాహ్ సిటీలోనూ దాడి జరిగిందని..అక్కడ 13 మంది చనిపోయారని చెప్పారు. దానికి సమీపంలోని నుసీరత్ శరణార్థి శిబిరంపై జరిగిన మరో దాడిలో 15 మంది మరణించారని అధికారులు వెల్లడించారు.

లక్ష్యాల ప్రకటన తర్వాత దాడులు తీవ్రం

బందీలందరినీ విడిపించడంతోపాటు హమాస్ గ్రూప్ మొత్తాన్ని నాశనం చేసి, గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని ఇజ్రాయెల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాల అనంతరం గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతున్నది. కేవలం ఈ మూడునాలుగు రోజుల్లోనే గాజాలో 300 మందికి పైగా మరణించారు. కాగా, గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులపై విమర్శలు పెరుగుతున్నాయి.

నెతన్యాహుపై కెనడా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి మిత్ర దేశాలతో పాటు ఇజ్రాయెల్ పొలిటికల్ లీడర్లు కూడా మండిపడుతున్నారు. ఈ విమర్శలను నెతన్యాహు తిరస్కరించారు. తమపై హమాస్ అక్టోబర్ 7, 2023న చేసిన దాడికి ఈ యుద్ధం ఒక పెద్ద బహుమతి అని సమర్థించుకున్నారు.

48 గంటల్లో 14 వేల మంది పిల్లలు చనిపోతరు

యుద్ధం వల్ల గాజాలో పెరుగుతున్న ఆహార సంక్షోభంపై యునైటెడ్ నేషన్స్(యూఎన్) హెచ్చరిక జారీ చేసింది. గాజా స్ట్రిప్‌లోకి తక్షణ సహాయం చేరకపోతే మరో 48 గంటల్లో 14 వేల మంది శిశువులు మరణించే ప్రమాదం ఉందని తెలిపింది. ఇజ్రాయెల్ దిగ్బంధం కారణంగా గాజాలోకి నిత్యావసర సామగ్రి సరఫరా నిలిచిపోయిందని వెల్లడించింది.

# నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించండి.. కోర్టు మెట్లెక్కిన స్టార్ హీరో భార్య



తమిళనాడు ,21 మే (క్రాంతి న్యూస్ ): తమిళ నటుడు జయం రవి , ఆయన భార్య ఆర్తి మధ్య గతకొంతకాలంగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. ఒకరిపై ఒకరు పరస్పరం విమర్శలు చేసుకుంటూ విడాకుల వరకూ వెళ్లారు. తాజాగా ఈ కేసులో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జయం రవి భార్య ఆర్తి మరోసారి కోర్టు మెట్లు ఎక్కింది. విడాకుల కేసులో భరణం కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. నెలకు రూ.40 లక్షలు భరణం ఇప్పించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై స్పందించిన కోర్టు విచారణను జూన్ 12కి వాయిదా వేసింది. మరి దీనిపై కోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందో అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా.. కొంతకాలంగా జయం రవి, గాయని కెనీషా మధ్య సన్నిహిత సంబంధాలున్నాయంటూ కోలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇటీవల వీరిద్దరూ కలిసి ఒక వివాహ వేడుకకు హాజరుకావడం, ఆ సందర్భంలోని ఫోటోలు బయటకు రావడంతో ఈ వదంతులకు మరింత బలం చేకూరింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఆర్తి విడాకుల కేసులో దూకుడు పెంచినట్లు తెలుస్తోంది. అంతేకాదు.. జయం రవి, గాయని కెనీషా మధ్య సన్నిహిత సంబంధాలపై స్పందిస్తూ.. సోషల్ మీడియా వేదికగా పరోక్ష పోస్టు కూడా పెట్టారు. తీవ్ర ఆవేదనతో కూడిన పోస్ట్‌ను షేర్ చేయడంతో అభిమానులు కూడా కాస్త ఎమోషనల్ అయ్యారు. కాగా, భార్య నుంచి తాను విడాకులు తీసుకుంటున్నట్టు జయం రవి ప్రకటించి ఏడాది పూర్తవడం గమనార్హం.

# మునగ ఆకులతో ఇంత మ్యాజిక్ ఉందా..?

హెల్త్ న్యూస్ ,21 మే (క్రాంతి న్యూస్ ): క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధ వ్యాధులు, అల్జీమర్స్‌ను అదుపు చేస్తాయి. కీళ్లనొప్పులు తగ్గించడంలోనూ మునగాకు ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. గాయలను త్వరగా మానేలా చేయడంలో



మునగకాయ ప్రయోజనాలు దాదాపు అందరికీ తెలిసిందే..కానీ, మునగ ఆకుల వల్ల కలిగే లాభాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. మునగ ఆకుల ప్రయోజనం తెలిస్తే మాత్రం అందరూ వాటి వినియోగాన్ని మొదలుపెట్టడం ఖాయమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మునగ ఆకు ప్రయోజనాలు, ఆరోగ్య లాభాలేంటో తెలిస్తే చిన్న రెమ్మ కూడా వదిలకుండా దాచుకుంటారు..ఎందుకంటే.. మునగ ఆకులో విటమిన్లతోపాటుగా లవణాలు, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ ఔషధం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మునగాకులో ఉండే 46 రకాల సహజ యాంటీ ఆక్సిడెంట్లు మునగాకు ముందు వరుసలో ఉంటుంది. మునగాకులో ఐరన్ అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగ ఆకును చేర్చుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

మునగాకు జీర్ణక్రియకు సాయపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడలోనూ ఉపయోగపడుతుంది. మునగ కాయ, ఆకు మాత్రమే కాదు.. ఎండిన మునగ గింజల పొడి శరీరంలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు.

# పింక్ సాల్ట్ వాడుతున్నారా?

హెల్త్ న్యూస్ ,21 మే (క్రాంతి న్యూస్ ): సాధారణంగా మనందరం వాడే ఉప్పు వైట్ కలర్‌లో ఉంటుంది. దాదాపు అందరి



ఇళ్లల్లోనూ ఈ తెల్ల ఉప్పునే ఎక్కువగా వాడుతుంటారు. కానీ, పింక్ సాల్ట్ గురించి మీకు తెలుసా..? అదే హిమాలయన్ పింక్ సాల్ట్ అని కూడా అంటారు. ఇది సహజంగా గులాబీ రంగులో ఉంటుంది. ఇది సాధారణ సాల్ట్ తో పోలిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ పింక్ సాల్ట్ ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

పింక్ సాల్ట్ ఉప్పులో ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయని పలు పరిశోధనలు చెబుతున్నాయి. టేబుల్ ఉప్పు కంటే ఎక్కువ కాల్షియం, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం ఈ పింక్ సాల్ట్‌లో ఉన్నాయని చెబుతున్నారు.. ఈ రాతి ఉప్పు జీర్ణ ఎంజైమ్లను సక్రియం చేయడానికి సహాయపడుతుంది. ఇది గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. పింక్ ఉప్పు జీర్ణక్రియ కోసం ద్రవ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, అవసరమైన పోషకాలను బాగా గ్రహించడానికి, కొవ్వు నిల్వను నివారించడానికి సహాయపడుతుంది.

వెచ్చని నీటితో కలిపినప్పుడు, పింక్ ఉప్పు ఎలక్ట్రోలైట్ సమతుల్యతను నిర్వహిస్తుంది, ఇది నిర్జలీకరణం, అలసటను నివారిస్తుంది, ఇది తరచుగా బరువు పెరగడంతో సంబంధం కలిగి ఉంటుంది. పింక్ సాల్ట్‌లో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియంతో సహా 84 ఖనిజాలు ఉంటాయి. ఈ రకమైన ఉప్పులోని ఖనిజాలు శరీరం నుండి విషాన్ని బయటకు పంపి ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడతాయి. ఇది గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. హిమాలయన్ పింక్ సాల్ట్ అని పిలిచే ఈ ఉప్పులోని మెగ్నీషియం కంటెంట్ కండరాలు, నరాలను సడలించడానికి సహాయపడుతుంది. ఇది నిద్ర నాణ్యతను పెంచుతుంది.

# మన శరీరానికి ప్రకృతి అందించిన దివ్యౌషధం..



హెల్త్ న్యూస్ ,21 మే (క్రాంతి న్యూస్ ): పసుపు, నిమ్మకాయ.. ఇవి మన వంటింట్లో ఉండే పదార్థాలే. తరచూ మనం వీటిని పలు రకాలుగా ఉపయోగిస్తుంటాం. పసుపును నిత్యం వంటల్లో వేస్తుంటారు. నిమ్మరసాన్ని చాలా వరకు ఆహారాల తయారీతోపాటు పానీయాల తయారీలోనూ ఉపయోగిస్తుంటారు. వేసవి కాలంలో సహజంగానే నిమ్మరసాన్ని ఎక్కువగా సేవిస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ రెండు పదార్థాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. కానీ వీటిని కలిపి తీసుకుంటేనే అధిక ప్రయోజనం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు, నిమ్మరసాన్ని కలిపి తీసుకోవడం వల్ల అనేక పోషకాలు లభించడంతోపాటు అనారోగ్య సమస్యలు కూడా తగ్గుతాయని, ఈ మిశ్రమంతో పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని వారు చెబుతున్నారు.

వాపులు, నొప్పులకు..

పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అందువల్ల వాపులను సైతం ఇది తగ్గిస్తుంది. అయితే ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే వాపులను మరింత సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు. దీంతోపాటు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ లేదా గౌట్ వంటి సమస్యలు ఉన్నవారికి ఈ రెండింటి మిశ్రమం దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఆయా సమస్యల నుంచి బయట పడేందుకు సహాయం చేస్తుంది. పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని తీసుకుంటే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షించుకోవచ్చు. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

లివర్ ఆరోగ్యానికి..

పసుపు, నిమ్మరసం మిశ్రమం జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు వెళ్లేలా చేస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. లివర్‌లో ఉన్న కొవ్వు కరిగిపోతుంది. ఈ రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఈ మిశ్రమం రోగ నిరోధక వ్యవస్థను మరింత దృఢంగా మారుస్తుంది. దీంతో శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని తీసుకుంటే మ్యాజిక్ బుల్లెట్‌లా పనిచేస్తుంది. ఇది మెటబాలిజంను పెంచుతుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరిగేలా చేస్తుంది. దీంతో బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారికి ఈ మిశ్రమం ఔషధంలా పనిచేస్తుంది.

దయాబెటిస్‌కు..

పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనంలో తేలింది. దయాబెటిస్ వ్యాధి ఉన్నవారికి కూడా ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని మన శరీరంపై బాహ్యంగా కూడా ప్రయోగించవచ్చు. దీన్ని ఫేస్ ప్యాక్ గా కూడా వాడవచ్చు. ఇలా చేస్తుంటే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. ముఖం యవ్వనంగా కనిపిస్తుంది. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే చర్మ సమస్యలు సైతం తగ్గిపోతాయి. గజ్జి, తామర, దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇక పసుపు, నిమ్మరసం మిశ్రమాన్ని గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాల్సి ఉంటుంది. అవసరం అనుకుంటే అందులో కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఇలా ఈ మిశ్రమం మనకు అద్భుతాలను అందిస్తుంది.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో వేడినీటితో వెల్లుల్లి నీరు తీసుకుంటే?




హెల్త్ న్యూస్ ,21 మే (క్రాంతి న్యూస్ ): ఉదయాన్నే ఖాళీ కడుపుతో వేడినీటితో వెల్లుల్లిపాయ తీసుకుంటే అనేక వ్యాధులు రాకుండా ఉంటాయి. వేడి నీటితో వెల్లుల్లి ప్రయోజనాలు తెలుసుకుందాము.పచ్చి వెల్లుల్లిని వేడి నీళ్లతో కలిపి తీసుకుంటే మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ గుణాలు పుష్కలంగా ఉన్న వెల్లుల్లిలోని బ్యాక్టీరియా వైరస్‌ను చంపే గుణాలను కలిగి ఉంటుంది.వెల్లుల్లి వెచ్చని నీరు కాలానుగుణ ఫంగల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ, అంటు వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.వెల్లుల్లి వేడినీరు రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి, ఇది గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది.వెల్లుల్లి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది.వెల్లుల్లిలోని పదార్థాలు సహజంగా రక్తాన్ని పలుచగా చేయడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుతాయి.

# క్రీడలు



## అహ్మదాబాద్‌లోనే ఆఖరి పోరు

స్పోర్ట్స్ న్యూస్ ,21 మే (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ 18వ సీజన్ తుదిపోరుకు అహ్మదాబాద్ వేదిక కానుంది. నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో జూన్ 3న ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఒక ప్రకటనలో తెలిపింది. రెండో క్వాలిఫయర్ పోరు కూడా అహ్మదాబాద్‌లోనే (జూన్ 1న) జరుగుతుంది. నిజానికి ఈ రెండు మ్యాచ్‌లు గత విజేత కోల్‌కతా నైట్‌రైడర్స్ కావడంతో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరగాలి. అయితే భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలతో లీగ్‌ను వారం వాయిదా వేశారు.



సవరించిన షెడ్యూల్ సమయంలో కోల్‌కతా, హైదరాబాద్‌లో వర్షాలు ఉంటాయనే సమాచారంతో ఈ రెండు నగరాల్లో జరగాల్సిన 'ప్లే ఆఫ్స్' మ్యాచ్‌లను అహ్మదాబాద్, ముల్లాన్‌పూర్ (న్యూ చండీగఢ్) తరలించారు. 2022, 2023 ఐపీఎల్ ఫైనల్స్ అహ్మదాబాద్‌లోనే జరిగాయి. ఇక ముందనుకున్న షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లో జరగాల్సిన తొలి క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లను ముల్లాన్‌పూర్‌లో నిర్వహిస్తారు.

ఈ నెల 29న తొలి క్వాలిఫయర్, 30న ఎలిమినేటర్ మ్యాచ్ ముల్లాన్‌పూర్‌లో జరుగుతాయి. దీంతో ఈ సీజన్‌లో కోహ్లి మ్యాచ్‌ను క్వాలిఫయర్ రూపంలో అయినా హైదరాబాద్‌లో చూడాలనుకున్న ప్రేక్షకులకు నిరాశే మిగిలింది. రొటేషన్‌లో భాగంగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)తో సన్‌రైజర్స్ హైదరాబాద్ హోం మ్యాచ్‌కు ఈసారి అవకాశం లేకుండా పోయింది. అయితే ఈ సీజన్‌లో ఆర్‌సీబీ ఆరంభం నుంచి అదరగొట్టడంతో ప్లే ఆఫ్స్ బెర్తను ఖాయం చేసుకుంది.

దీంతో టాప్-2 జట్ల మధ్య తొలి క్వాలిఫయర్... 3-4వ స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఎలిమినేటర్... ఈ రెండింటిలో ఏదైనా ఒక మ్యాచ్‌లోనైనా కోహ్లి మెరుపులు చూడాలనుకున్న హైదరాబాద్ ప్రేక్షకులు ఇప్పుడు మరో సీజన్ దాకా నిరీక్షించక తప్పదు. ఈ నెల 23న బెంగళూరు, సన్‌రైజర్స్‌ల మధ్య బెంగళూరు వేదికగా జరగాల్సిన లీగ్ మ్యాచ్‌ను లక్నోకు మార్చారు.

23న బెంగళూరులో భారీ వర్ష సూచన ఉండటంతో మ్యాచ్‌ను లక్నోకు తరలించినట్లు బీసీసీఐ తెలిపింది. ఇప్పటికే చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన చివరి మ్యాచ్ వర్షంతో తుడిచిపెట్టుకుపోయింది. ఐపీఎల్ పునఃప్రారంభమైన 17న బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్‌ల మధ్య మ్యాచ్ వర్షార్పణమైంది.

**ఐపీఎల్ 'ప్లే ఆఫ్స్'షెడ్యూల్**

మే 29 క్వాలిఫయర్ -1
ముల్లాన్‌పూర్
మే 30 ఎలిమినేటర్
ముల్లాన్‌పూర్
జూన్ 1 క్వాలిఫయర్ -2
అహ్మదాబాద్
జూన్ 3 ఫైనల్
అహ్మదాబాద్

## ధోనీ కాళ్లు మొక్కిన వైభవ్ సూర్యవంశీ.



స్పోర్ట్స్ న్యూస్ ,21 మే (క్రాంతి న్యూస్ ): రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ . ప్రస్తుతం ఓ సెన్సేషన్. 14 ఏళ్ల ఆ యువ క్రికెటర్ తన ఆటతీరులో అందర్నీ స్టన్ చేశాడు. భారీ షాట్లతో అలరిస్తున్న ఆ కుర్రాడు.. చెన్నైతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లోనూ దుమ్మురేపాడు. కేవలం 33 బంతుల్లోనే 57 రన్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే మ్యాచ్ ముగిశాక.. క్రికెటర్లు గ్రీటింగ్స్ చెప్పుకుంటున్న సమయంలో.. టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కాళ్లు మొక్కాడు వైభవ్. సీనియర్ల పట్ల ఉన్న తన గౌరవాన్ని చాటుకున్నాడు ఆ కుర్రాడు. వరుసగా ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటున్న సమయంలో.. ఒక చేయితో షేక్ హ్యాండ్ ఇస్తూనే.. మరో చేయితో ధోనీ పాదాన్ని తాకే ప్రయత్నం చేశాడు వైభవ్. ఆ సమయంలో లైట్ స్మైల్ ఇస్తూ వైభవ్‌ను మెచ్చుకున్నాడు ధోనీ. ఈ ఘటన కెమెరాకు చిక్కింది. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతున్నది.

గతంలో కూడా రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ ఇదే తరహాలో ధోనీ కాళ్లు మొక్కాడు. ఇప్పుడు వైభవ్ కూడా ఆ సీనియర్ క్రికెటర్ ఆశీస్సులు పొందే ప్రయత్నం చేశాడు. వాస్తవానికి ధోనీ స్వంత పట్టణమైన రాంచీకి సమీపంలోనే బీహార్‌లోని సమస్తిపూర్ ఉన్నది. రెండు రాష్ట్రాలుగా విడిపోవడానికి ముందు ఆ రెండు పట్టణాలు బీహార్‌లోనే ఉండేవి. ఐపీఎల్‌లో తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌ను రాజస్థాన్ రాయల్స్ ఘనంగా ముగించింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. చెన్నై నిర్దేశించిన 188 పరుగుల లక్ష్యాన్ని రాయల్స్ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 57, 4ఫోర్లు, 4సిక్స్‌లు), శాంసన్ (41), జైస్వాల్ (36) దంచేశారు. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై.. ఆయుష్ మాత్రే (43), డెవాల్డ్ బ్రెవిస్ (42), శివమ్ దూబె (39) రాణించడంతో 20 ఓవర్లలో 187/8 స్కోరు చేసింది. రాజస్థాన్ బౌలర్లలో ఆకాశ్ మధ్వాల్ (3/29), యుధ్వీర్ సింగ్ (3/47) రాణించారు.

## వచ్చే సీజన్‌లో మరింత మెరుగ్గా వస్తాం: సంజు శాంసన్



స్పోర్ట్స్ న్యూస్ ,21 మే (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ప్రయాణం ముగిసింది. తమ చివరి మ్యాచ్‌ను మంగళవారం దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆడింది. ఈ పోరులో రాజస్థాన్ రాయల్స్ ఆరువికెట్ల తేడాతో విజయం సాధించింది. పది పరాజయాలు, నాలుగు విజయాలతో ఈ సీజన్‌ను రాజస్థాన్ ముగించింది. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజుశాంసన్ మాట్లాడాడు. 'మేం మరింత బాగా ఆడాల్సింది. ఇది అదృష్టానికి సంబంధించింది కాదు. మేం కొన్ని పొరపాట్లు చేశాం. తర్వాతి సీజన్‌కు మరింత మెరుగ్గా వస్తాం. మా ఆటతీరుపై మేమంతా సమీక్షించుకుంటాం' అని శాంసన్ అన్నాడు.

అనంతరం తమ బౌలింగ్, బ్యాటింగ్ గురించి వివరించాడు. 'మా జట్టుకు మంచి యువ బౌలింగ్ లైనప్ ఉంది. మేం జోఫ్రా ఆర్చర్, సందీప్‌ను మిస్సవుతున్నాం. వారికి మంచి భవిష్యత్తు ఉంది. ఆకాశ్ మద్వాల్ కేవలం నాలుగు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. షేన్ బాండ్ మార్గదర్శకత్వంలో అతడు రాటుదేలుతున్నాడు. కోచ్ రాహుల్ ద్రవిడ్ కు, మాకు అతడి కఠోర శ్రమ గురించి తెలుసు. మేమంతా అతడి ప్రదర్శనతో సంతోషంగా ఉన్నాం. ఇక వైభవ్ సూర్యవంశీ గురించి చెప్పాలంటే మాటలు చాలడం లేదు. అతడు అద్భుతమైన సెంచరీ బాదాడు. స్లో బాల్స్‌ను ఓవర్ కవర్ మీదుగా కొట్టగలడు. చెన్నైతో మ్యాచ్‌లో చక్కగా ఆడాడు. ఇంత చిన్న వయసులోనే అతడికి ఆటపై చక్కటి అవగాహన ఉంది. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు' అని సంజు శాంసన్ అన్నాడు.

## యువ ఆటగాళ్లు ఒత్తిడికి గురి కావొద్దు ఎంఎస్ ధోని





స్పోర్ట్స్ న్యూస్ ,21 మే (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ , రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ 6 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. రాజస్థాన్ 17.1 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్ అనంతరం ధోని యువ క్రికెటర్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చాడు.

'మీ మీద అంచనాలు పెరిగినపుడు ఒత్తిడికి గురికావొద్దు. సీనియర్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది నుంచి నేర్చుకోండి. యువ ఆటగాళ్లు 200 ప్లస్ స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేయాలనుకున్నపుడు, బ్యాటింగ్‌లో నిలకడ కొనసాగించడం కష్టమే. అయినా మ్యాచ్‌లో ఏ దశలో అయినా సిక్స్‌లు కొట్టగల సామర్థ్యం వారి సొంతం' అని మ్యాచ్ అనంతరం ధోని అన్నాడు.


అలాగే మ్యాచ్‌లో తమ టీమ్ ప్రదర్శన గురించి కూడా మాట్లాడాడు. 'మేం ప్రత్యర్థి జట్టు ముందు మంచి లక్ష్యమే ఉంచాం. కానీ మ్యాచ్ ఆరంభంలో త్వరత్వరగా వికెట్లు కోల్పోవడంతో లోయర్, మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి పడింది. బ్రెవిస్ చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. అతడు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు రన్‌రేట్ చక్కగా ఉంది. కానీ మేం మొదట్లోనే వికెట్లు కోల్పోవడంతో దాన్ని కొనసాగించలేకపోయాం. పేసర్ కాంబోజ్ చక్కగా బౌలింగ్ చేశాడు. మనం ఊహించిన దానికంటే అతడి బంతులు మనల్ని వేగంగా తాకుతాయి. పవర్‌ప్లేలో మూడు ఓవర్లు బౌలింగ్ చేయడమంటే అంత తేలిక కాదు. కానీ కాంబోజ్ బాగా బౌలింగ్ చేశాడు' అని ఎంఎస్ ధోని వివరించాడు. చెన్నై సూపర్ కింగ్స్ మే 25న ఈ సీజన్‌లో తన చివరి మ్యాచ్ ఆడనుంది. అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఆ మ్యాచ్‌లో చెన్నై, గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఇందులో ధోని సేన నెగ్గి, విజయంతో సీజన్ ముగించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# సినిమా న్యూస్





## ఆర్య 3 టైటిల్
## రిజిస్టర్ చేసిన దిల్ రాజు..



టాలీవుడ్ నుంచి ఆల్ టైమ్ ఫేవరేట్ సూపర్ హిట్ సినిమాల జాబితాలో టాప్‌లో ఉంటుంది ఆర్య. అల్లు అర్జున్, దిల్ రాజు కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ చిత్రం సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది. అల్లు అర్జున్ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను అమాంతం పెంచేసిన ఆర్య బాక్సాఫీస్ వద్ద రికార్డులు కొల్లగొట్టింది.

ఇక ఆ తర్వాత వచ్చిన సీక్వెల్ ఆర్య 2 బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయినా.. ఈ సినిమాను ప్రేక్షకులు ఇప్పటికీ ఎంజాయ్ చేస్తుంటారు. ఇక

అల్లు అర్జున్ -సుకుమార్ కాంబోలో వచ్చిన ఈ క్రేజీ ఫ్రాంఛైజీలో మరో పార్టు ఉండబోతుందా..? అంటే అవుననే చెబుతున్నాయి తాజా కథనాలు. దిల్ రాజు ఆర్య 3 టైటిల్‌ను ఫిలిం చాంబర్‌లో రిజిస్టర్ చేసినట్టు తాజా వార్త ఒకటి తెరపైకి వచ్చింది.మరి ఇంతకీ దిల్ రాజు ఆర్య 3 టైటిల్ రిజిస్టర్ ఏ హీరో కోసం చేశాడంటూ చర్చ మొదలైంది. ఈ టైటిల్‌ను తన మేనల్లుడు ఆశిష్ రెడ్డి కొత్త ప్రాజెక్ట్ కోసమే రిజిస్టర్ చేశారంటూ మరో టాక్ కూడా నడుస్తోంది.

## ముంబైలో మిరాయ్

ముంబై గుహల్లో తేజా సజ్జా సాహసాలు చేస్తున్నారు. ఎందుకంటే యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ 'మిరాయ్' కోసం. తేజా సజ్జా, రితికా నాయక్ జంటగా, మంచు మనోజ్ విలన్ గా నటిస్తున్న సినిమా 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టులో రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో సూపర్‌యోధగా తేజ కనిపిస్తారు. తాజాగా 'మిరాయ్' కొత్త షెడ్యూల్ షూటింగ్ చిత్రీకరణ ముంబైలోని చారిత్రక గుహల్లో ప్రారంభమైంది. తేజ , ఇతర ప్రధాన పాత్రధారులు ఈ షూటింగ్‌లో పాల్గొంటున్నారని మేకర్స్ తెలిపారు."మిరాయ్' కోసం తేజా సజ్జ పూర్తిగా మేకోవర్ అయ్యారు. 2డీ, 3డీ ఫార్మాట్స్‌లో ఎనిమిది భాషల్లో ఈ చిత్రం రిలీజ్ కానుంది" అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: గౌరహరి, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, క్రియేటివ్‌ప్రొడ్యూసర్: కృతీ ప్రసాద్.



## కేన్స్‌లో తొలిసారి మెరిసిన జాన్వీకపూర్

తారల సందడితో 78వ కేన్స్ చిత్రోత్సవాలు కోలాహలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈనెల 13న ప్రారంభమైన ఈ సినీ వేడుక 24 వరకు జరగనుంది. ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇప్పటికే కొందరు నటీనటులు అరంగేట్రం చేసి ఆకట్టుకున్నారు. తాజాగా నటి జాన్వీకపూర్ తొలిసారి కేన్స్‌లో మెరిశారు. తన లుక్‌తో శ్రీదేవిని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆమె కేన్స్ లుక్‌కు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి

పొడవాటి గౌన్‌ను ధరించిన జాన్వీ రాచరికం ఉట్టిపడేలా రెడ్ కార్పెట్‌పై హొయలొలికించారు. ఆమెతో పాటు 'హోమ్ బౌండ్' చిత్రబృందం కూడా కేన్స్‌కు హాజరైంది. రెడ్ కార్పెట్‌పై జాన్వీకి ఇషాన్ ఖట్టర్ సాయం చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. జాన్వీ లుక్ చూసినవారంతా శ్రీదేవి గుర్తుకు వస్తున్నారంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇషాన్ ఖట్టర్, జాన్వీ కపూర్ జంటగా నీరజ్ ఘైవాన్ తెరకెక్కించిన 'హోమ్ బౌండ్' సినిమాని ఆ వేడుకలో ప్రదర్శించనున్నారు. ఈ ఏడాది కేన్స్‌కు ఎంపికైన ఏకైక భారతీయ చిత్రం ఇదే కావడం విశేషం. ఇది టీమ్‌కు దక్కిన గౌరవం అని జాన్వీ అన్నారు. దీనికోసం చిత్రబృందమంతా అక్కడికి చేరుకుంది.



## సరికొత్తగా 'శక్తిమాన్'..



1990లలో అత్యంత ప్రజాదరణ పొందిన టెలివిజన్ షో శక్తిమాన్ . ముఖేశ్ ఖన్నా ప్రధాన పాత్రలో నటించిన ఇది భారత్‌లోనే మొదటి సూపర్ హీరో సిరీస్. ఇప్పుడు మరోసారి నేటితరాన్ని అలరించడానికి సిద్ధమైంది. సరికొత్త ఫార్మాట్‌లో ముఖేశ్ ఖన్నా వచ్చేస్తున్నారు. ఆడియో సిరీస్‌లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. దీనికి ముఖేశ్ ఖన్నా వాయిస్ ఓవర్ ఇవ్వనున్నారు. దీనిపై ఆయన ఆనందం వ్యక్తంచేశారు. "శక్తిమాన్ కేవలం ఓ షో మాత్రమే కాదు. ఇది కొన్ని మిలియన్ల మందికి ఎమోషన్. మరోసారి దీన్ని ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ఆనందంగా, గర్వంగా ఉంది. నేటితరానికి అనుగుణంగా పాకెట్ ఎఫ్ఎంలో ఆడియో సిరీస్ రూపంలో అందించనున్నాం. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఇయర్‌ఫోన్స్‌లో ఇప్పుడు శక్తిమాన్‌ను ఎంజాయ్ చేయండి. శక్తిమాన్ విలువలు, అతడి బలం, సూపర్ పవర్‌లను తిరిగి పరిచయం చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్ గొప్ప మార్గాన్ని కనుగొంది. నేటి యువత ఇష్టపడే ఫార్మాట్లో కొత్త కథలతో మీ ముందుకు వస్తుంది" అని చెప్పారు. 1997 నుంచి 2005 వరకూ శక్తిమాన్ దూరదర్శన్‌లో ప్రసారమైంది. ఇప్పుడు దీన్నే ఆడియో రూపంలో అందించనున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పనులు జరుగుతున్నాయి.

## ఎన్నాళ్లకెన్నాళ్లకు...

ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ హిట్టందుకుంది నిధి అగర్వాల్ . ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయాయి. ఈ బ్యూటీ ప్రస్తుతం రెండు భారీ పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో నటిస్తుందని తెలిసిందే. వీటిలో ఒకటి పవన్ కల్యాణ్ నటిస్తోన్న హరిహరవీరమల్లు కాగా.. మరోవైపు ప్రభాస్ టైటిల్ రోల్ పోషిస్తున్న రాజాసాబ్.

ముందుగా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారం ఈ సినిమాలు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తున్నాయి. ఇక ఈ రెండు ప్రాజెక్టులపై పూర్తి ఆశలు పెట్టుకున్న నిధి అగర్వాల్‌కు వరుస వాయిదాలు నిరాశనే మిగులుస్తూ వస్తున్నాయి. హరిహరవీరమల్లు రీషెడ్యూల్ చేయడంతో నిధి అగర్వాల్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైం రానే వచ్చింది. ఫైనల్‌గా నిధి అగర్వాల్ సినిమా ప్రమోషన్స్ మొదలుపెట్టేసింది.

మే 21న కొత్త పాట లాంచ్‌తో ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. నిధి అగర్వాల్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉండి ప్రమోషన్స్‌పైనే ఫోకస్ పెట్టినట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. హరిహరవీమల్లు నాలుగేళ్లుగా సెట్స్‌పై కొనసాగుతుండగా.. నిధి తన కెరీర్‌లో అగ్రభాగం ఈ ప్రాజెక్టుకే కేటాయించింది. మొత్తానికి ఇన్నాళ్ల తర్వాత తమ అభిమాన నటి నిధి అగర్వాల్ మళ్లీ ప్రేక్షకులతో ఇంటరాక్ట్ అవుతుండటంతో అభిమానులు, ఫాలోవర్లు ఆనందంలో మునిగితేలుతున్నారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com